నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




గజ్వేల్‌లో నాయకులతో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

## కేసీఆర్ నాయకత్వం
# గజ్వేల్‌కు గౌరవం

గజ్వేల్, నవంబర్ 8 : 'గజ్వేల్‌లో కేసీఆర్ ఉంటేనే గౌరవం...మా ముఖ్యమంత్రి... మా గజ్వేల్ అని చెప్పుకునే అవకాశం లభిస్తుంది' అని ఆర్థిక , వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్‌లో గురువారం సీఎం కేసీఆర్ నామినేషన్ వేయనున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం హెలిప్యాడ్ ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. మాబలం..బలగం కార్యకర్తలేనని గుర్తుచేశారు. గజ్వేల్‌లో అనుకున్న దానికన్నా ఎక్కువ అభివృద్ధి జరిగిందన్నారు. నాటి గతుకుల గజ్వేల్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు బతుకుల గజ్వేల్‌గా మార్చారన్నారు. విద్యాలయాలు, రిజర్వాయర్లకు నిలయంగా నియోజకవర్గం మారినట్లు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. గజ్వేల్‌ను నాలుగు దశాబ్దాలు ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు.

- అనుకున్న దానికన్నా ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది..
- అభివృద్ధిలో నాలుగు దశాబ్దాల ముందు నిలిపిన సీఎం
- కార్యకర్తలే.. మాబలం..బలగం
- నేడు గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలు
- చివరి బహిరంగ సభ 28న గజ్వేల్‌లోనే నిర్వహిస్తాం..
- ముఖ్యమంత్రికి లక్షకు పైగా మెజార్టీ ఖాయం
- ఆర్థిక , వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- గజ్వేల్‌లో హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



నారాయణఖేడ్‌లో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నేతలు



అందోల్‌లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్, నేతలు

# సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ప్రజల ఆశీర్వాదంతో ఐదేండ్లు సేవకులుగా పనిచేస్తాం
- నియోజకవర్గాలను మరింత అభివృద్ధి చేస్తాం
- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో విజయం సాధిస్తాం
- అందోల్, నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థులు క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి
- రిటర్నింగ్ అధికారికి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు
- హాజరైన రెండు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, నాయకులు

3



మెదక్‌లో ఎరుకల కులస్తుల సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

6

## కేసీఆర్ పాలనలో కులవృత్తులకు జీవం

- ఎరుకల కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత
- మరోసారి ఆదరించండి.. మరిన్ని పనులు చేసుకుందాం
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## ఆరోరోజు ఎనిమిది నామినేషన్లు

- మెదక్ నియోజకవర్గంలో మూడు నామినేషన్లు
- నర్సాపూర్ నియోజకవర్గంలో ఐదు నామినేషన్లు

8



బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తరఫున నామినేషన్ పత్రాలను ఆర్‌వో శ్రీనివాసులుకు అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## తెలంగాణ పథకాలు
# దేశానికి ఆదర్శం

- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- సీఎం కాబోయేది కేసీఆరే..
- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- వెల్దుర్తి మండలంలో ముమ్మరంగా ప్రచారం
- ప్రభుత్వ పథకాలను వివరిస్తుంటే ప్రజల నుంచి అపూర్వ స్పందన
- గ్రామగ్రామాన డప్పుచప్పుళ్లు, పటాకులు కాల్చుతూ ఘనస్వాగతం

8

**ఉద్యమాల ద్వారా సాధించుకున్న** తెలంగాణను అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్ది, బంగారు తెలంగాణగా మార్చాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ సుపరిపాలనను అందిస్తుంటే, కాంగ్రెస్, బీజేపీలు సీమాంధ్ర పార్టీలు కుమ్మక్కై తెలంగాణను దోచుకోవడానికి చూస్తున్నాయని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండలంలోని యశ్వంతరావుపేట, తండా, మన్నెవారి జలాల్‌పూర్, తండా, దామరంచ, అక్కమ్మపల్లి, ధర్మారం, అందుగులపల్లి, మహ్మద్‌నగర్‌తండా, మానేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

- వెల్దుర్తి, నవంబర్ 8



ప్రచారంలో సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,



మన్నెవారి జలాల్‌పూర్‌తాండాలో గిరిజన వేషధారణలో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి